

మొక్కలు నాటుతున్న ప్రకృతి వైద్య నిపుణులు రామచంద్ర



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ

# పర్యావరణాన్ని కాపాడుదాం

- ప్రకృతి వైద్య నిపుణులు కేవై.రామచంద్ర
- గోపాల గోశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ఇబ్రహీంపట్నం, జూన్ 5 (ఆంధ్రప్రభ) : భవిష్యత్తు మానవాళికి పెను ప్రమాదంగా మారనున్న పర్యావర ణాన్ని కాపాడుకునే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రకృతి వైద్య నిపుణులు కేవై రామచంద్ర సూచించారు. ఈ మేరకు ఇబ్రహీం పట్నం సమీపంలోని గోపాల గోశాలలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ విజ్ఞాన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఆ సంస్థ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైద్య నిపుణులు రామచందర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ అంతరించిపోతున్న ప్రకృతిని సమిష్టిగా కాపాడాలని సూచించారు. మొక్కలు పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు. మన చుట్టూ ఉన్న జీవరాశులు మానవాళిలో అంతర్భాగ మేనని వాటిని రక్షించుకోవాలని తెలిపారు. భవిష్యత్తు తరాలకు కావలసినంత ఆక్సిజన్ ప్రకృతి వల్లనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రారంభిం చారు. అలాగే విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చి గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఇబ్రహీంపట్నం ఎంఈవో హీర్యా నాయక్, తేజ విద్యా సంస్థల అధిపతి అప్పారావు, ఆర్గనైజర్ స్రవంతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియు డీసీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 99రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా

# ముమ్మర ఏర్పాట్లు

- నేడు డబిల్పూర్, శ్రీరంగవరంలో గ్రామ సభలు
- మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి



మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

మేడ్చల్, జూన్5 (ఆంధ్రప్రభ) : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల మున్సిపల్ కార్యాచరణలో భాగంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు వార్డు సభలు నిర్వహిం చనున్నట్లు పురపాలక సంఘం కమి షనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అభివృద్ధి లక్ష్యంగా ఈ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా శనివారం జూన్ 6 న మున్సిపాలిటీ పరిధిలో రెండు చోట్ల వార్డు సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఉదయం 10:00 గంటలకు దాబిల్పూర్ హైస్కూల్ చౌరస్తా వద్ద మొదటి వార్డు సభ, అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు శ్రీరంగవరం గాంధీ విగ్రహం వద్ద రెండో వార్డు సభ జరగనుందని ఆయన వివరించారు. వార్డుల వారీగా స్థానిక సమస్యలను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిష్కారాలు చూపేందుకు ఈ సభలు ఎంతగానో దోహదపడతాయని కమిషనర్ తెలిపారు. వార్డుల ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల సభ్యులు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వార్డు సభలను విజయవంతం చేయాలని కమిషనర్ కృష్ణారెడ్డి కోరారు.

# అధికారుల నిర్లక్ష్యమా..!

## కలప మాఫియా మాయాజాలమా..!

- శని, ఆది వారాలు.. అక్రమాలకు అనుకూలం
- తెలిసినా.. తెలియనట్లు స్పందించని అధికారులు
- దొంగచాటుగా పని కానిస్తున్న అక్రమ కలప రవాణాదారులు



ఎలాంటి అనుమతులు లేకుండా చింతచెట్ల నరికివేత

కొందుర్గు , జూన్ 5(ఆంధ్రప్రభ) : శని, ఆది వారాలు వస్తే చాలు.. అక్రమ కలప రవాణాదారులకు పండుగ వాతావరణం నెలకొంటోంది. ప్రభుత్వ యంత్రాంగం సెలవు మూడ్‌లో ఉండ డాన్ని అవకాశంగా మలుచుకుంటున్న కలప మాఫీయా , అర్ధరాత్రి వేళల్లో దొం గచాటుగా విలువైన కలపను తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారాన్ని కొనసాగి స్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ సంపదను కాపాడాల్సిన అధికా రులు అక్రమ రవాణా జరుగుతున్న విష యం తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన రమదారులు, కొందుర్గు మండల పరిధి లోని శ్రీరంగాపూర్ చిన్న ఎల్కిచర్ల గ్రామీణ మార్గాల గుండా తరలుతున్న కలప వాహనాలు ప్రజలకు కనిపిస్తున్నా సంబంధిత శాఖల కళ్లకు మాత్రం కనిపించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. రాత్రి వేళల్లో చెక్ పోస్టుల ఏర్పాటు లేక పర్యవేక్షణ సడలి పోవడం తో అక్రమార్కుల రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు అధికారుల మౌనమే అక్రమ రవాణా దారులకు ధైర్యం ఇస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమాలకు అడ్డు కట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా..? మాఫీయా మాయజాలమా..?**

అక్రమ కలప రవాణా వెనుక ఉన్న అసలు సూత్రదారులపై చర్యలు తీసుకో క పోవడంతో ప్రభుత్వఆదాయానికి గండి పడటమే కాకుండా అటవీ సంపద కూడ ప్రమాదంలో పడుతుందని పర్యా వరణ పరిరక్షణ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి అక్రమ రవాణాపై ఉక్కుఉ పాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రంగారెడ్డి కలెక్టరేట్‌లో విషాదం

- మానసిక వేధింపులతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్య
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



ఇబ్రహీంపట్నం రూరల్, జూన్ 5 (ఆంధ్రప్రభ) : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పై అధికారి మానసిక వేధింపులు తట్టుకోలేక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదిభట్ల సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కయాంజల్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన శ్రీధర్ బాబు (39) రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ గిరిజన సంక్షేమ శాఖలో అవుట్‌సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 1న రాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గత కొంతకాలంగా కలెక్టరేట్‌లో పై అధికారి నుంచి తీవ్ర మానసిక వేధింపులకు గురవుతున్నట్లు మృతుడి సహోద్యోగులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 2న ఉదయం కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆదిభట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు. వేధింపులకు పాల్పడిన అధికారి ఎవరు అనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు.

### ఎల్లంపేట మున్సిపాలిటీలో

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ
- పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలి
- ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్
- ఎల్లంపేటను గ్రీన్ టౌన్‌గా మారుద్దాం..
- పర్యావరణ దినోత్సవంలో ప్రజాప్రతినిధుల పిలుపు

మేడ్చల్, జూన్ 5 (ఆంధ్రప్రభ) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బృహత్తర మొక్కల నాటడం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలో పచ్చ దనాన్ని పెంచడం, పర్యావరణ పరిరక్షణపై పౌరుల్లో అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడియా శ్రీదేవి రమేష్ నాయక్, వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి కౌన్సిలర్లు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మానవ మనుగడకు, పర్యావర ణ సమతుల్యతకు వృక్షాలే జీవనాధారమని స్పష్టం చేశారు. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో, జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో గ్లోబల్ వార్మింగ్ సవాళ్లను ఎదుర్కోవడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎల్లంపేట పట్టణాన్ని మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత గా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అం దించేందుకు కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ప్రతినిధులు, ప్రజలు పునరుద్ఘాటించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

### ఎంప్లాయిస్ యూనియన్

# నూతన కమిటీ ఎన్నిక

- డిపో అధ్యక్ష కార్యదర్శులుగా పరమేష్, జంగయ్య



డిపో మేనేజర్‌ను కలిసి సమస్యలను వివరిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం, జూన్ 5 (ఆంధ్రప్రభ) : ఇబ్రహీంపట్నం డిపో ఎంప్లాయిస్ యూని యన్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా చెరుకూరి పరమేష్, జిల్లా జంగయ్యలు ఎన్నిక య్యారు. ఈ మేరకు శుక్రవారం రిజినల్ కార్యదర్శి పాపయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ డిపో మేనేజర్ కలిసి ఆర్టీసీ కార్మికుల సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వాజర్ యాదగిరి ,అడ్వాజర్ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, కోశాధికారి బాలకిషన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా వేలం తేదీన ఉ॥ 11.00గం॥లుగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 15.06.2026న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942523188 | గోనే ఎస్ కిరణ్ రెడ్డి |
| 2 | జూబ్లీహిల్స్ | 103942523189 | గోనే ఎస్ కిరణ్ రెడ్డి |
| 3 | జూబ్లీహిల్స్ | 103942522764 | కుమ్మరి లక్ష్మి |
| 4 | జూబ్లీహిల్స్ | 103942523015 | ఆగుల కృష్ణ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా వేలం రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్